# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY



## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954



Cerculated by Hyderbad, Nalgonda, Nizambad, Warngall, Khammam, Rangareddy, Kamareddy, Medak, Adilabad,Manchiryal, KarimNagar

పబ్లిషర్: హైదరాబాద్ సంపుటి : 1 సంచిక : 22 సోమవారం 02- 9-2024 పేజీలు : 4 వెల రూ.- 3


## వర్షాల ఎఫెక్ట్..

### 2న తెలంగాణలో విద్యాసంస్థలకు సెలవు



హైదరాబాద్:**మన వెలుగు** భారీ వర్షాల నేపథ్యంలో తెలంగాణలో సోమవారం (సెప్టెంబరు 2) అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించింది.సోమవారం సాయంత్రం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పలుచోట్ల రహదారులపై భారీగా వరద ప్రవహిస్తోందని చెప్పారు. వరద ఉన్నచోట ఎవరూ రోడ్డు దాటేందుకు ప్రయత్నించవద్దని సూచించారు. అత్యవసరం అయితే తప్ప ప్రజలెవరూ బయటికి రావొద్దని మంత్రి సూచించారు.

## సీఎం రేవంత్ రెడ్డికి అమిత్ షా ఫోన్..

### తక్షణ సాయం చేస్తామని హామీ



**మన వెలుగు హైదరాబాద్,** బంగాళా ఖాతంలో అల్పపీడనం తీవ్ర వాయు గుండంగా మారడం.. 'అస్నా' తుఫాన్) కారణంగా భారీ వర్షాలతో తెలుగు రాష్ట్రాల్లోని జలాశయాలకు వరద నీరు పోటెత్తు తోంది.ఇప్పటికే పలుచోట్ల కొందరు గల్లంత య్యారు. వరద నీరు ఇండ్లలోకి రావడంతో పాటు పలు చోట్ల రోడ్డులు తెగిపో వడం వంటి సంఘటనలు భయపెడుతు న్నాయి.

దాంతో, రెండు రాష్ట్రాల్లోని పరిస్థితిపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాఆరా తీశారు.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడులకు ఆయన ఫోన్ చేశారు. తక్షణమే అవసరమైన సాయం అందిస్తామని ఆయన ఇద్దరు సీఎంలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణలో ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా చర్యలు తీసుకుంటున్నామని రేవంత్ రెడ్డి షాకు వివరించారు.ఎడతెరిపి లేని వాన కారణంగా తెలంగాణ, అంధ్రప్రదేశ్‌లో వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. శనివారం నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తెలంగాణలో పలు జిల్లాలు జలమయం అయ్యాయి.

ఖమ్మం, మహబూ బాబాద్, వరంగల్, సూర్యాపేట జిల్లా ల్లో కుండపోత దెబ్బకు రోడ్లు దెబ్బతి న్నాయి. పలుచోట్ల జనాలు నీళ్ల మధ్యలో చిక్కుకొన్నారు. ఇక మహబూబాబాద్ జిల్లా

## కోర్టుల్లో 'వాయిదాల సంస్కృతి' మారాలి



దిల్లీ: **మన వెలుగు** సత్వర న్యాయం అందించాలంటే కోర్టుల్లో వాయిదాల సంస్కృతి మారాల్సిన అవసరం ఉందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. పెండింగు కేసులు భారీ స్థాయిలో పెరిగిపోవడం అతిపెద్ద సవాల్ అన్నారు.
జిల్లా న్యాయవ్యవస్థ జాతీయ సదస్సులో ప్రసంగించిన ఆమె.. న్యాయాన్ని రక్షించాల్సిన బాధ్యత దేశంలోని న్యాయమూర్తులందరిపై ఉందన్నారు."కొన్ని సందర్భాల్లో పలుకుబడి ఉన్న వ్యక్తులు నేరం చేసిన తర్వాత నిర్భయంగా, స్వేచ్ఛగా తిరుగుతుండటం బాధాకరం. ఆ నేరాల్లో బాధితులు మాత్రం తామే నేరం చేసినట్లు భయంతో బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. మరోవైపు.. కోర్టులకు హాజరు కావడమనేది సామాన్యులపై ఒత్తిడి పెంచుతుంది. కోర్టుల్లో వాయిదాల పద్ధతిని మార్చేందుకు అన్ని విధాలా కృషి చేయాలి. న్యాయాన్ని రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉంది" అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు.
న్యాయవ్యవస్థలో మహిళా అధికారుల సంఖ్య పెరగడంపై హర్షం వ్యక్తం చేశారు.దిల్లీలోని భారత్ మండపంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్‌లు హాజరయ్యారు. మరోవైపు ముందురోజు ఇదే సదస్సులో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ.. మహిళలపై జరిగే నేరాల్లో బాధితులకు సత్వరం న్యాయం లభించాలని, అప్పుడే వారికి భద్రతపై భరోసా లభిస్తుందని ఉద్ఘాటించారు. ఈ క్రమంలోనే 2019లో ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల పథకాన్ని తీసుకువచ్చామని ప్రధాని మోదీ గుర్తుచేశారు.

## నేడు ,రేపు పాఠశాలలకు సెలవు

### సీఎం చంద్రబాబు నాయుడు



**విజయవాడ, మన వెలుగు**
ఆంధ్రప్రదేశ్ లో రేపు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రేపు కూడా వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ చేసిన హెచ్చరికతో పాఠశాలలకు సెలవులు ప్రకటించాలని ఆయన అధికారులతో జరిగిన సమీక్షలో తెలిపారు.ఇప్పటికే రాష్ట్రంలో వర్షాలు వరదల్లో తొమ్మిది మంది చనిపోవడం బాధాకరమని చంద్రబాబు అన్నారు.
ఎల్లుండి తగ్గే అవకాశం...ఇప్పటికే చాలా వరకు వర్షాలు తగ్గాయని, కానీ వరద ముప్పు పొంచి ఉందని చెప్పారు. ఎల్లుండి లోగా వర్షాలు తగ్గుతాయని ఆయన తెలిపారు. కృష్ణా గుంటూరు జిల్లాలో అసాధారణ వర్షపాతం నమోదు అయిందని 37 సెం.మీవరకు వర్షం కురిసింది అని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## కక్షసాధింపు ఆపకపోతే మావాళ్లు తిరగబడతారు




,గుంటూరు:**మన వెలుగు** మాజీ మంత్రి పేర్నినాని, మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ గుడివాడలో నాని బంధువును పలకరించడానికి వెళితే రాళ్లు రువ్వారని వైఎస్సార్‌సీపీ నేత అంబటిరాంబాబు అన్నారు.ఈ ఘటనపై తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయంలో ఆదివారం(సెప్టెంబర్1) అంబటి మీడియాతో మాట్లాడారు.పేర్నినానిపై జరిగిన దాడిపై ఇప్పటివరకు పోలీసులు ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. జిల్లా ఎస్పీకి తమ పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స ఫోన్ చేసినా ఎస్పీ ఫోన్ తీయలేదన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేదని మండిపడ్డారు.అంబటి ప్రెస్‌మీట్ ముఖ్యాంశాలు..
మాజీ మంత్రిని తిరగటానికి వీళ్ళేదని అనటం సమంజసమాచట్టబద్ధంగా వ్యవరిస్తామని చంద్రబాబు పదేపదే చెబుతున్నారుఇంటూరు రవి కిరణ్ ఎన్నికల ముందు సోషల్ మీడియాలో పోస్టింగ్ పెట్టారని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు
అతన్ని న్యాయవాదుల సాయంతో పేర్ని నాని పీఎస్ నుంచి బయటకు తీసుకొచ్చారు
ఇది రెడ్ బుక్ రాజ్యాంగం కాక మరేంటి పోలీస్ వ్యవస్థ నిర్వీర్యం అయి రాష్ట్రంలో అరాచకత్వం ప్రబలుతోందిపోలీసులు రక్షణ కల్పించకపోవడం ధర్మమేనావరద బాధితులకు సాయం చేయాల్సిన సమయంలో ఇటువంటి దాడులు చేస్తారాహోంమంత్రి సమాధానం చెప్పాలి ఇది సరైన విధానం కాదుతప్పుడు కేసులు పెడుతూనే దౌర్జన్యాలకు పాల్పడుతున్నారుకక్ష సాధింపు చర్యలు మానుకో కుంటే మావాళ్ళు తిరగబడతారుపోలీసులపై కూడా కేసులు పెడతామంటున్నారు

## తెలంగాణలో భారీ వర్షాలకు 9 మంది మృతి



హైదరాబాద్: **మన వెలుగు** తెలంగాణలో వర్షాలు భారీగా కురుస్తున్నాయి. భారీ వర్షాలు, వరదల కారణంగా ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంట వరకు రాష్ట్రంలో 9 మంది మృతి చెందినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు.భారీ వర్షాలకు మున్నేరు వాగు ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో ఖమ్మంలోని లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. పలు ఆపార్ట్‌మెంట్‌లలోని సెల్లార్లు వరద నీటితో నిండాయి. రహదారులన్నీ చెరువులను తలపిస్తున్నాయి. భారీగా ట్రాఫిక్ స్తంభించడంతో వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఏపీ, తెలంగాణ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షాల నేపథ్యంలో సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది.
బాధితులను కాపాడేందుకు హెలికాప్టర్లు..
ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెంలో పాలేరు వాగులో దంపతులు గల్లంతయ్యారు. మున్నేరు వరద బాధితులను కాపాడేందుకు హెలికాప్టర్లను ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. విశాఖలోని నేవీ అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. ఖమ్మం నగరానికి రెండు నేవీ హెలికాప్టర్లు పంపించాలని కోరారు. కోదాడలో అగ్నిమాపక, విపత్తు నిర్వహణ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. ఇళ్లలో చిక్కుకున్న వారిని బోట్లలో సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

## కోస్తాంధ్రకు భారీ వర్ష సూచన..



విశాఖపట్నం:**మన వెలుగు** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం శనివారం అర్ధరాత్రి కళింగపట్నం సమీపంలో తీరం దాటిందని విశాఖ వాతావరణకేంద్రం అధికారి శ్రీనివా సరావు తెలిపారు.తీరం దాటిన వాయుగుండం జగదల్‌పూర్‌కు ఆగ్నేయంగా 60 కిలోమీటర్లు, విశాఖకు వాయు వ్యంగా 120 కి.మీ దూరంలో ఉందని పేర్కొన్నారు. ఇది క్రమంగా దక్షిణ ఒడిశా- విదర్భ చేరుకుని బలహీనపడుతుందని తెలిపారు.దీని ప్రభావంతో ఆదివారం, సోమవారం కోస్తాంధ్రలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వెల్లడించారు. బాపట్ల జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసినట్టు ప్రకటించారు. ఉత్తరాంధ్ర తీరం వెంబడి బలమైన గాలులు వీస్తాయని, ఈరోజు, రేపు మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని తెలిపారు. గడిచిన 24 గంటల్లో అమరావతిలో 26 సెంమీ, తిరువూరులో 25, గుంటూరులో 23, తెనాలిలో 18, మంగళగిరిలో 17, విజయవాడలో 17.5 సెం.మీ చొప్పున అత్యధిక వర్షపాతం నమోదైనట్టు వివరించారు.

## నగరంలో రేపు భారీ వర్షాలు అమ్రపాలి




వివరాలు 2లో

మన తెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు · తెలుగు దినపత్రిక
సోమవారం 02 సెప్టెంబర్2024

# భారీ వర్షాల ఎఫెక్ట్..

## 'గోదావరి' రద్దు.. 'విశాఖ' ఆలస్యం




ఎడతెరిపిలేకుండా లేకుండా కురుస్తోన్న భారీ వర్షాలు తెలుగు రాష్ట్రాల్లో బీభత్సం సృష్టిస్తున్నాయి. ఈ వర్షాల ప్రభావానికి ఇప్పటికే పెద్ద సంఖ్యలో రైళ్లు రద్దుకాగా..నాందేడ్-సంబల్‌పుర్ వెళ్లే నాగావళి ఎక్స్‌ప్రెస్‌తో పాటు మరికొన్ని రైళ్లు బాగా ఆలస్యంగా నడుస్తున్నాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. తాజాగా గోదావరి ఎక్స్‌ప్రెస్ సహా 19 రైళ్లను రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే (%వాశీబ్ష్ట జవత్‌తీుశ్రీ ఝఅశ్రీఖువం%) ప్రకటించింది. ఆదివారం సర్వీసులందించనున్న హైదరాబాద్- విశాఖ- హైదరాబాద్ (12728/12727) గోదావరి ఎక్స్‌ప్రెస్ (%+శీఝుఋతీఱ జుఞజూతీవం%) రైళ్లతో పాటు మొత్తం 19 రైళ్లను రద్దు చేస్తూ తాజాగా బులిటెన్ విడుదల చేసింది. అలాగే, భారీ వర్షాలకు పట్టాలపై వరదనీరు చేరడంతో 15 రైళ్లను దారిమళ్లిస్తున్నట్లు పేర్కొంది. మరోవైపు, సికింద్రాబాద్-భువనేశ్వర్ మధ్య సర్వీసులందించే విశాఖ ఎక్స్‌ప్రెస్ (17016) రైలు 2 గంటలు ఆలస్యంగా బయల్దేరనుంది. ఈ సాయంత్రం 4.50 గంటలకు సికింద్రాబాద్‌లో బయల్దేరాల్సిన ఈ రైలును సాయంత్రం 6.50గంటలకు రీషెడ్యూల్ చేసినట్లు అధికారులు తెలిపారు.

# కోదాడలో వర్ష బీభత్సం..

## కొట్టుకొచ్చిన కారులో మృతదేహం



కోదాడసూర్యాపేట జిల్లా కోదాడ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పట్టణం వరదనీటిలో రెండు మృతదేహాలు లభ్యమయ్యాయి.వైష్ణవి పాఠశాల సమీపంలోని వాగులో రెండు కార్లు, ఆటోలు వరద ఉధృతికి కొట్టుకుపోయాయి. కారులో ఓ మృతదేహం ఉన్నట్లు అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. మృతుడిని రవి అనే వ్యక్తిగా నిర్ధరించారు. శ్రీమన్నారాయణ కాలనీలో మరో మృతదేహం లభ్యమైంది. మృతుడిని శ్రీనివాసనగర్‌కు చెందిన టీచర్ వెంకటేశ్వర్లుగా గుర్తించారు. శనివారం రాత్రి బైక్‌పై ఇంటికి వెళ్తూ వరదలో ఆయన గల్లంతయ్యారు. ఈ క్రమంలో ఆదివారం ఆయన మృతదేహాన్ని గుర్తించారు.పట్టణంలో వరద ధాటికి డివైడర్ల పైనుంచి వరద ప్రవహిస్తోంది. దీంతో పలు డివైడర్లను పగులగొట్టి సహాయక చర్యలు చేపట్టారు. అనంతగిరి, మేళ్లచెరువు రహదారులపై పూర్తిగా రాకపోకలను నిలిపేశారు. కోదాడ పెద్ద చెరువు మత్తడి దూకడంతో నయానగర్ జలదిగ్బంధంలో చిక్కుకుంది. లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. హైదరాబాద్‌కు వెళ్లే జాతీయ రహదారిపై వరద నీరు చేరడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

# తెలంగాణ-ఏపీ మధ్య నిలిచిపోయిన వాహనాల రాకపోకలు



హైదరాబాద్: ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో రోడ్లన్నీ జలమయమవుతున్నాయి. దీంతో తెలంగాణ-ఏపీ మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. తెలంగాణ -ఏపీ సరిహద్దు రామాపురం వద్ద చిమిర్యాల వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది.కోదాడ నుంచి వరదనీరు దిగువకు భారీగా ప్రవహిస్తోంది. నల్లబండగూడెం వద్ద జాతీయ రహదారిపైకి నీరు చేరింది. దీంతో అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం ఐతవరం వద్ద హైవేపైకి నీరు చేరింది. వరద ప్రవాహంతో జాతీయ రహదారిపై రాకపోకలు స్తంభించిపోయాయి.


వాగులో చిక్కుకున్న ఆర్టీసీ బస్సు

నల్లబండగూడెం వద్ద పాలేరు వాగులో ఆర్టీసీ బస్సు చిక్కుకుపోయింది. బస్సులోని 30 మంది ప్రయాణికులు సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారు. రహదారులపైకి నీరు చేరుకోవడంతో విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లే ఆర్టీసీ బస్సులను అధికారులు నిలిపివేశారు. దీంతో ప్రయాణికులు విజయవాడ బస్టాండ్‌లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# హిందూ టీచర్ల బలవంతపు రాజీనామాలు

ఢాకా: బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై దాడులు అంతకంతకూ పెరిగిపోతున్నాయి. షేక్ హసీనా ప్రభుత్వం పడిపోయినప్పటి నుండి, హిందూ ఉపాధ్యాయులు తమ ప్రభుత్వ ఉద్యోగా లకు రాజీనామా చేయవలసి వస్తోంది. నిరసనకారులు పాఠశాలలు, కళాశాలలకు వచ్చి పలు నినాదాలు చేస్తూ హిందూ ఉపాధ్యాయులు రాజీనామా చేయాలని కోరుతూ వారిపై ఒత్తిడి తెస్తున్నారు. ఈ నేపధ్యంలో 50 మంది హిందూ ఉపాధ్యాయులు తమ ఉద్యోగాలను వదిలిపెట్టారు.

బంగ్లాదేశ్ వార్తాపత్రిక ప్రోథోమ్ అలో తెలిపిన వివరాల ప్రకారం ఆగష్టు 29న కొందరు విద్యార్థులు బరిషల్‌లోని బకర్‌గంజ్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శుక్లా రాణి హల్దర్ కార్యాలయాన్ని ముట్టడించి, రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆమె కొద్దిసేపు వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినా ఫలితం లేకపోవడంతో ఆమె ఖాళీ కాగితంపై నేను రాజీనామా చేస్తున్నాను అని అని రాసి, వారికి ఇచ్చారు.ఆగస్ట్ 18న అజింపూర్ ప్రభుత్వ బాలికల పాఠశాల, కళాశాలకు చెందిన 50 మంది బాలికలు ప్రిన్సిపాల్ గీతాంజలి బారువా, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ గౌతమ్ చంద్ర పాల్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ షహనాజా అక్తర్‌లను రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.





డైలీ స్టార్ వార్తాపత్రికతో బారువా మాట్లాడుతూ 'ఆగస్టు 18కి ముందు వారు ఎప్పుడూ నా రాజీనామాను అడగలేదు. ఆ రోజు ఉదయం వారు నా కార్యాలయంలోకి చొరబడి నన్ను అవమానించారు' అని ఆమె తెలిపారు. సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతున్న వీడియో లలో ఉపాధ్యాయులను విద్యార్థులు చుట్టుముట్టడం, రాజీనామా లేఖలపై బలవంతంగా సంతకం చేయించడం కనిపిస్తుంది.

కబీ నజ్రుల్ యూనివర్శిటీలోని పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్ గవర్నెన్స్ స్టడీస్ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ షంజయ్ కుమార్ ముఖర్జీ మీడియాతో మాట్లాడుతూ

తాను డిపార్ట్‌మెంట్ హెడ్ పదవికి బలవంతంగా రాజీనామా చేయవలసి వచ్చింది. ఆ సమయంలో బంగ్లాదేశ్‌కు చెందిన రచయిత్రి తస్లీమా నస్రీన్ మైనారిటీ హిందువులకు మద్దతుగా మాట్లాడారు. బంగ్లాదేశ్‌లోని ఉపాధ్యా యులను బలవంతంగా రాజీనామా చేయిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తాత్కాలిక అధ్యక్షుడు యూనస్ ఈ అంశంపై స్పందించడం లేదన్నారు.

# కిమ్ ఆయుధాలకు కృతజ్ఞతగా పుతిన్ గిఫ్ట్..

సియోల్: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్‌లు బహుమతులను ఇచ్చిపుచ్చుకోవడాన్ని తరచూ చూస్తుంటాం.తాజాగా పుతిన్ మరోసారి కిమ్‌కు గిఫ్ట్‌లను పంపించారు. మేలిమి జాతికి చెందిన 24 గుర్రాలను కిమ్‌కు బహుకరించారు. ఉక్రెయిన్ (%ఖఎతీఝఱఅవ ఝతీ%)తో యుద్ధం వేళ ఉత్తర కొరియా నుంచి ఆయుధాలను సరఫరా చేసినందుకు కృతజ్ఞతగా ఈ రిటర్న్ గిఫ్ట్‌ను పంపినట్లు స్థానిక మీడియా కథనాలు ప్రచురించింది.



కొన్ని రోజుల క్రితం పుతిన్ ఉత్తర కొరియాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆ దేశ నియంత కిమ్‌తో పలు ద్వైపాక్షిక ఒప్పందాలు కుదుర్చుకున్నారు. పాశ్చాత్య దేశాల నుంచి తమ రెండు దేశాల్లో ఎవరిపై దాడి జరిగినా పరస్పర సహాయం చేసుకుంటామని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే ఉక్రెయిన్‌తో యుద్ధం కొనసాగుతున్న వేళ.. రష్యాకు సాయంగా ఆయుధాలను పంపించారు. దీనికి బదులుగా ఈ గుర్రాలను పంపించినట్లు తెలుస్తోంది.ఓర్లోవ్ ట్రోటర్ జాతికి చెందిన 19 స్టాలియన్లు, ఐదు మరే జాతి గుర్రాలను రష్యా పంపించింది. ఈ జాతి గుర్రాలంటే కిమ్‌కు ఎంతో ఇష్టమట. ఈ జాతి గుర్రాలు ఉత్తర కొరియా వారసత్వానికి ప్రతీకలుగా భావిస్తారు. గతంలో ట్రోటర్ గుర్రంపై కిమ్ స్వారీ చేసిన చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. గతంలోనూ ఇరు దేశాల అధినేతలు ఒకరికొకరు బహుమతులను ఇచ్చుకున్నారు. పంగ్సన్ అనే తెల్లటి వేటాడే శునకాలను పుతిన్‌కు కిమ్ గిఫ్ట్‌గా ఇచ్చారు. అందుకు.. రష్యా అధ్యక్షుడు కూడా ఆరుస్ లిమోసిన్ కారును బహుకరించారు.

ఇరువురు దేశాధినేతలు ఆ కారులో కొద్దిసేపు షికారు చేశారు. ఆ తర్వాత కిమ్‌కు 447 మేకలను ఇచ్చారు. తాజాగా మేలి జాతికి చెందిన గుర్రాలను నియంత కిమ్‌కు బహుమతిగా ఇచ్చారు.

# వరద బీభత్సం..

## సింగ్‌నగర్‌లో హృదయ విదారక ఘటన



విజయవాడ: సింగ్‌నగర్‌లో వరద బీభత్సం సృష్టించడంతో ప్రజల కష్టాలు హృదయ విదారకంగా మారాయి. వరద దాటే ప్రయత్నం చేస్తూ మహిళ మృతి చెందింది. గంగానమ్మ ఆలయం ఎదురుగా మసీదు రోడ్డులో ఈ ఘటన జరిగింది.

నీటిలో నుంచి దాటుతుండగా మహిళ గుండెపోటుతో మరణించింది. తరలించలేక మృతదేహాన్ని కారుపైనే పెట్టి వదిలేశారు స్థానికులు. మొత్తం జలమయం కావడంతో జనజీవనం స్తంభించింది.

కాగా, మున్నేరుకు భారీగా వరద పోటెత్తింది. హైదరాబాద్-విజయవాడ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. కీసర-ఐతవరం మధ్య రహదారిపై వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. హైవేపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఏపీలో నాలుగు జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. 24 గంటల్లో భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ అయ్యింది. ఏలూరు, కృష్ణా, బాపట్ల జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయ్యింది. తీరం వెంబడి 45-55 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: విశాఖ వాతావరణ కేంద్రం హెచ్చరికాలు జారీ చేసింది.

# గోదావరి ఎక్స్‌ప్రెస్ సహా పలు రైళ్లు రద్దు: సౌత్ సెంట్రల్ రైల్వే

షి,హైదరాబాద్: భారీ వర్షాల కారణంగా దక్షిణమధ్య రైల్వే పరిధిలో రైళ్లు భారీగా రద్దవుతున్నాయి. తాజాగా గోదావరి ఎక్స్‌ప్రెస్ సహా 19 రైళ్లను రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఆదివారం సేవలందించాల్సిన హైదరాబాద్- విశాఖ- హైదరాబాద్ (12728/12727) గోదావరి ఎక్స్‌ప్రెస్ రైళ్లతో పాటు మొత్తం 19 రైళ్లను రద్దు చేస్తున్నట్లు సౌత్ సెంట్రల్ రైల్వే తాజా బులిటెన్ విడుదల చేసింది.

భారీ వర్షాలకు పట్టాలపై వరదనీరు చేరడంతో మరో 15 రైళ్లను దారిమళ్లిస్తున్నట్లు పేర్కొంది. సికింద్రాబాద్-భువనేశ్వర్ మధ్య సర్వీసులందించే విశాఖ ఎక్స్‌ప్రెస్ (17016) రైలును ఈ సాయంత్రం 4.50 గంటలకు బదులుగా సాయంత్రం 6.50గంటలకు రీషెడ్యూల్ చేసినట్లు తెలిపింది.మరోవైపు, దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ తాజా పరిస్థితిపై ఉన్నతాధికారులతో సమీక్షించారు. రైలు సర్వీసుల పునరుద్ధరణ, భద్రతాపరమైన చర్యలపై ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ వద్ద అధికారులతో చర్చించారు.




# నగరంలో రేపు భారీ వర్షాలు: అమ్రపాలి

హైదరాబాద్: రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో నిన్నటి నుంచి విపరీతంగా వర్షం కురుస్తోందని, ఎక్కడ సమస్యలు లేకుండా అన్ని విభాగాల సమన్వయంతో చర్యలు తీసుకుంటాన్నామని గ్రేటర్ హైదరాబాద్(జీహెచ్ఎంసీ) కమిషనర్ అమ్రపాలి తెలిపారు.వర్షాలపై ఆమె ఆదివారం(సెప్టెంబర్1) వాటర్ లాగిన్ పాయింట్స్, మూసీ పరివాహక ప్రాంతాలు, హుస్సేన్ సాగర్‌పై నిరంతరం నిఘా పెట్టాం. అన్ని డిపార్ట్‌మెంట్‌ల అధికారులను అప్రమత్తం చేశాం. నగరానికి రేపు భారీ వర్ష సూచన ఉన్నందున అధికారులను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించాం. జీహెచ్ఎంసీ పరిధిలో ఉద్యోగులకు సెలవులను రద్దు చేశాం. జోనల్ కమిషనర్లు 24 గంటలు రోడ్లపైనే ఉంటున్నారు. ప్రాణనష్టం జరగకుండా అన్ని ఏర్పాట్లు చేశాం'అని అమ్రపాలి చెప్పారు.



మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
సోమవారం 02 సెప్టెంబర్2024

# తలారి లక్ష్మన్న కు ప్రశంస పత్రం అందజేసిన ఎమ్మెల్యే



రాయదుర్గం ( మన వెలుగు) సెప్టెంబర్ 01 : గుమ్మగట్ట మండలం గలగల గ్రామం నివాసుడైన హరిజన మారెన్న మరియు తలారి లక్ష్మన్న మన టిడిపి యాప్ లో టాప్ పొజిషన్లో ఉన్నా యూజర్స్ లుగా ప్రశంస పత్రం అందు కున్న వాళ్లకు ఎమ్మెల్యే కాల శ్రీనివాసులు కంగ్రాజులేషన్ చెప్పారు మరియు ప్రశంస పత్రం అందించారు. మన టిడిపి యాప్ లో రాయదుర్గం మన సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో నారా లోకేష్ ఆధ్వర్యంలో రాయ దుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు లో ద్వారా ప్రశంస పత్రములు అందజేయడం జరిగింది. మరియు ఈ అవకాశం కల్పించిన కాల్వ శ్రీనివాసులు ఎమ్మెల్యే మరియు గుమ్మగట్ట మండలం కూటమి పార్టీ పెద్దలకు లీడర్లకు కార్యక ర్తలకు మరియు గలగల గ్రామం కూటమి పార్టీ లీడర్లకు కార్య కర్తలకు అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు.

## భారీ వర్షాలు దృష్ట ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

- వర్ష ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ



జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) సెప్టెంబర్ 01 :
జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టామని అన్నారు.జిల్లాలోని వివిధ శాఖల సమన్వయంతో ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్దంగా పని చేయాలని అధికారులకు సూచించారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశా లపై ప్రజలను ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలను చైతన్య పర్చాలని సూచించారు.ప్రజలు కూడా వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదులు, కాలువలు,కుంటలు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. విద్యుత్ స్తంభాల సమీపంలోకి వెళ్లవద్దని,ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## నాగరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు



అనంతపురం, ( మన వెలుగు ) సెప్టెంబర్ 01 :
అనంతపురం పట్టణంలో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు తన స్వగృహంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ఆయనకు శుభాకాం క్షలు తెలపడానికి సినీ ప్రముఖులు,రాజకీయ ప్రముఖులు, బహుజన సమాజ్ పార్టీ నాయకులు పారిశ్రామీకావేత్తలు, పత్రికావిలేఖరులు, పలు రాజకీయనాయకులు, స్నేహితులు, బంధుమిత్రులు, భారీ ఎత్తున తరలివచ్చి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ... నాపై ఉన్న అభిమానానికి ఎంతో విలువైన సమయాన్ని వెచ్చించి సుదూర ప్రాంతాలలో నుండి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయదుర్గం నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు మండి జానకిరాముడు,రాయదుర్గం నియోజకవర్గం సెక్రటరీ జి. రామాంజినేయులు,అనంతపురం జిల్లా నాయకులు కాసా నాగరాజు,తోపుదుర్తి కుల్లాయప్ప, హరి ప్రసాద్, అడ్వకేట్ సి శ్రీరాములు, బాలరాజు, చక్రి,భాస్క ర్ రెడ్డి. జిలాన్ భాష, రాజశేఖర్, కల్లముడి రాజా, సాయి తేజ, మొదలగు వారు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# భారీ వర్షాలు..చెరువులుగా మారిన రోడ్లు...!

## - వరద నీటిలో విద్యానగర్ కాలనీ- ప్రజలు వాహనదారులు ఇక్కట్లు

భద్రాద్రి కొత్తగూడెం, ( మన వెలుగు ) సెప్టెంబర్ 01 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడం కారణంగా లోతట్టు ప్రాంతాలతో పాటు ప్రధాన రహదారులు జలమయం అయ్యాయి. జిల్లా కేంద్రం పరిధిలోని చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీకి వరద నీరు పోటెత్తింది. దీంతో ప్రధాన రహదారులు జలమ యంగా మారి చెరువులను తలపించింది. వరద నీరు భారీగా పేరుకుపోయిన కారణంగా ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. విద్యానగర్ కాలనీ పక్కనే చింతలచెరువు ఉండడంతో ఆ చెరువు వర్షపు నీటితో నిండి కాలువ గుండా నీరు బయటకు వచ్చి పొంగిపొర్లింది. గతంలో కూడా ఇదే మాదిరిగా జరిగిన అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. శనివారం ఆదివారం నాడు కురిసిన భారీ వర్షాల వల్ల చెరువు నిండిపోయి ఆ వరద నీరు అంతా విద్యానగర్ కాలనీ ప్రధాన రోడ్డుపైకి వచ్చి రాకపోకలకు ఇబ్బంది కలిగిం చింది. వర్షం వస్తే విద్యానగర్ కాలనీవాసుల్లో దడ మొదలవు తుందని పలువురు వ్యాఖ్యానించడం గమనార్హం. ఏది ఏమైనా ప్రతి ఏడాది వర్షాకాలంలో విద్యానగర్ కాలనీకి వరద పోటు తాకిడి ఉండడం మూలంగా ప్రజలు ఆందోళన చెందు తున్న పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితి నుండి సమస్య పరిష్కా రం అయ్యే విధంగా ప్రజా



ప్రతినిధులు చిత్తశుద్ధితో కృషి చేయాలని విద్యానగర్ కాలనీ ప్రజలు వేడుకుంటున్నారు.

# గణపతులు సిద్ధం....!


**మొదలైన మండపాల పనులు**

**ఈసారి అధికంగా పెరుగనున్న విగ్రహాల ఏర్పాటు**

భద్రాద్రి కొత్తగూడెం, ( మన వెలుగు ) సెప్టెంబర్ 01 : వినాయక చవితి పండగ దగ్గర పడుతుంది.. ఇంకా పది రోజులు మాత్రమే ఉండడంతో కొంతమంది ఉత్సవ కమిటీ సభ్యులు ఇప్పటినుంచే వినాయక పందిళ్లను వేసే పనిలో నిమగ్నమయ్యారు. వినాయక ఉత్సవాలలో భాగంగా వివిధ రకాల గణపతులు రూపుదిద్దుకొని అమ్మకానికి రెడీ అయ్యా యి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల పరిధి లోని శ్రీనగర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఒక వ్యాపారి వినాయక విగ్రహాలను తయారుచేసి వాటికి పెయింటింగ్ వేసి అమ్మకానికి సిద్ధం చేశారు. రాజస్థాన్ తమిళనాడు హైదరాబా ద్ నగరాల నుంచి వినాయక విగ్రహాలకు సంబంధించిన రా మెటీరియల్ తీసుకువచ్చి గణపతుల ప్రతిమలను తయారు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం ఆరు నెలల ముందు నుండి కొనసాగుతున్నట్లుగా విగ్రహాలను తయారు చేసే వ్యాపారి పేర్కొనడం



జరిగింది. బొజ్జ గణపతి, నంది వాహనం గణపతి, కమలములో గణపతి, మూషిక వాహనంలో గణపతి, నెమలి ఆర్చి వినాయక విగ్రహం, శివుడు పార్వతి విగ్రహంతోపాటు తదితర రూపాలలో బొజ్జ గణపతులను తయారు చేసి అమ్మకానికి సిద్ధం



చేయడం జరిగింది. కొంతమంది ఇప్పటినుంచే విగ్రహాలను కొనుగోలు చేసుకుని తీసుకువెళ్తున్నారు. ఈ నెల 7న వినాయక చవితి ప్రారంభం కావడంతో పాటు ఉత్సవాల సైతం మొదలు కానున్నాయి. ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఏజెన్సీ ప్రాంతాల్లో పందిళ్లను ఏర్పాటు చేసి సిద్ధంగా ఉంచారు.

# నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి

- **ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్ట పరచాలి**
- **అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి**
- **పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి**
- **భారత కమ్యూనిస్టు పార్టీ**




రాయదుర్గం (మనవెలుగు ) సెప్టెంబర్ 01 :
నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్ట పరచాలని,అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని, సిపిఐ ఆధ్వర్యంలో వినాయక సర్కిల్లో కరపత్రాలు విడుదల చేసి నిరసన తెలిపారు. అనంతరం ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని,ధరలు స్థిరీకరణకు బడ్జెట్లో నిధులు కేటాయించి సక్రమంగా వినియోగించా లని,అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని,ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టపరిచి కేరళ తరహాలో నిత్యవసర వస్తువులను సబ్సిడీ రేట్లకే చౌక డిపోల ద్వారా అందించాలని, ఆహార భద్రతా చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని,పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలను తగ్గించాలని, రేషన్ కార్డు దారులకు ఈ కేవైసీ ప్రక్రియ సుల భతరం చేసి సరైన ఏర్పాటు చేయాలని, జనాభా గణన పటి ష్టంగా నిర్వహించాలని ఈ డిమాండ్లతో దేశవ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా కూడా సిపిఐ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుండి 6 వరకు రోజురోజుకు నిత్యవసర వస్తువులు ధరలు పెరగడాన్ని నిరసీస్తూ అనేక రకాల ఆందోళన చేపట్టడానికి రూపొందిం చడం జరిగిందని, బియ్యం పప్పులు అనేక నిత్యవసరల ధరలు దేశవ్యాప్తంగా కూడా చుక్కలు అంటుతున్నాయని, పేద సామాన్య మధ్య తరగతి ప్రజలు ఏం కొనేటట్టు లేదు ఏం తినేట్టు లేదు దీనికి తోడు పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇబ్బడి ముబ్బడిగా పెంచిందని, పేదల ఆదాయం పెరగకుండా ధరలు విపరీతంగా పెరగడంతో ప్రజాజీవనం అస్తవ్యస్తంగా మారుతోంది అధిక ధరల తగ్గింపు హామీలు కేవలం ఎన్నికల ప్రచారానికి పరిమితమయ్యాయి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువుల ను ఇవ్వాల్సిన ప్రభుత్వాలు కేవలం నాసిరకం బియ్యం పంపి ణీతో సరిపెట్టేస్తున్నారు కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ సర్కార్ కేవలం కార్పొరేట్ గుత్త పెట్టుబడిదారుల అడుగులకు మడుగులొత్తుతూ పాలన సాగిస్తోందే తప్ప ప్రజా జీవన ప్రమాణాల మెరుగుదలకు ఏమాత్రం ప్రయత్నించడం లేదు ఒకవైపు కొత్త రేషన్ కార్డులు మంజూరుకు జనాభా లెక్కలతో ముడిపెడుతూ మరోపక్క కార్డుదారులు మరోసారి ఆధారాలు చూపి రేషన్ కార్డులు పునరుద్ధరించుకోవాలనే నిబంధనలు పెడుతూ రేషన్ కార్డులు కుదించే యోజనలో ప్రభుత్వాలు ఉన్నాయి దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలను బేఖతారు చేస్తున్నాయి పేదరిక నిర్మూలనతో పాటు ప్రజలకు పౌష్టికా హారం అందించే బాధ్యత నుండి ప్రభుత్వాలు తప్పుకునేం దుకు చూస్తున్నాయి ఈ ప్రజా వ్యవస్థలో ప్రజలకు ఉన్నటు వంటి హక్కులను పూర్తిగా అమలుపరచి రేషన్ కార్డులకు ఏ నిబంధన లేకుండా దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూడాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐగా తెలియజేస్తున్నాం లేని పక్షంలో దశలవారీగా ఉద్యమాలకు పిలుపునిస్తూ అవసరమై తే ఆందోళన అనంతరం కూడా చలో విజయవాడ కైనా అవ సరమైతే ఢిల్లీ కూడా పిలుపునిస్తామని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిక చేస్తున్నా మని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ రైతు సంఘం తాలూకా అధ్యక్షుడు నర్సింహులు, సిపిఐ తాలూకా సహాయ కార్యదర్శి గురు స్వామి, సిపిఐ మండల కార్యదర్శి దుర్గన్న, ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య రాయదుర్గం తాలూకా కార్య దర్శి పార్వతి, సిపిఐ నాయకులు నాగరాజు, రాంతుల్లా ఏఐఎస్ఎఫ్ ఏఐవైఫ్ విద్యార్థి యువజన సంఘాల నాయకు లు దినకర్,మాధవ్,రాజు,తేజ,రాజేష్,సమీర్, బాలు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
సోమవారం 02 సెప్టెంబర్2024

# బిఆర్ఎస్ పై కాంగ్రెస్ మంత్రులు ఆరోపణలు చేయడం దురదృష్ట కరం

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



కరీంనగర్, ( మన వెలుగు ) సెప్టెంబర్ 01 : బిఆర్ఎస్ పై కాంగ్రెస్ మంత్రులు ఆరోపణలు చేయడం దురదృష్ట కరమని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కెసిఆర్ ప్రజల్లో వస్తా రట ఏ ముఖం పెట్టుకొని వస్తారు అని మల్లు భట్టి విక్రమార్క మాట్లాడారని, దీనిని బిఆర్ఎస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్ని అబద్ధాలు చెప్పారని, 420 హామీలల్లో ఒకే ఒక రుణ మాఫీ చేశామని అన్నారు కానీ పూర్తి స్థాయిలో జరగలేదని,
22 లక్షలపై చిలుకు రైతులకు రుణ మాఫీ చేసి, గొప్పలు చెప్పుకొంటున్నారని, ఏ గ్రామంలోనైన మీరు ఇచ్చిన రుణ మాఫీ పూర్తి స్థాయి లో జరిగిందా అని రుణమాఫీ రైతుల వివరాలు పత్రికల్లో పూర్తి స్థాయిలో సమాచారం వస్తోందని,మీరు చెప్పింది ప్రతి ఒక్క రైతు రుణమాఫీ డిసెంబర్ 9 తేదీన ఒకే సారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామన్నారని, రైతు కూలీలు, కౌలు రైతులకు ఇస్తామన్నారు.22 లక్షల పై చిలుకు రైతులకు మాత్రమే రుణ మాఫీ చేసింద్రు. కెసిఆర్ చెప్పినవి, చెప్పనివి ఎన్నో హామీలు నెరవేర్చాలని కొప్పుల ఈశ్వర్ అన్నారు. తెలంగాణ రాక ముందు 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కదా మీ పాలనలో వ్యవసాయం సాగిందా సాగు నీళు ఉన్నాయా. ఆత్మహత్యలు, ఆకలి చావు, వలసలు లేవా అని ప్రశ్నించారు. కెసిఆర్ పాలనలో నీళ్ళు వచ్చినై అంటే ప్రాజెక్టులు నిర్మాణం జరగలేదా అని, కాళేశ్వరం ప్రాజెక్టును బదనం చేసింద్రు కాని కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణకి జీవనాధారం అని రుజువైందని, కాళేశ్వరం పంపులు ఆన్ చేయకపోతే రాష్ట్రంలో నలుమూలల నీళ్ల ఇవ్వలేని పరిస్థితి కనిపిస్తుందని, వ్యవస్థ నిర్మాణం చేసిన కేసీఆర్ ను ఏ మొఖం పెట్టుకొని వస్తావు అంటారా అని, అసలు ఏ మొఖం పెట్టుకొని ప్రజల్లో మీరు తిరుగుతున్నారో కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు చెప్పాలని, అసలు మీరు ఒక ఫ్రీ బస్ తప్ప మీరు ఏ ఒక్క హామీ అమలు చేయలేదని, మా ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చామని, ఇన్ని ఉద్యోగాలు ఇచ్చిన కెసిఆర్ ను ఏ మొఖం పెట్టుకొని వస్తావు అని అంటారా అని మల్లు భట్టి విక్రమార్క పర్యటించింది సింగరేణి ప్రాంతమే కదా మీ హయాంలో పోగొట్టిన డిపెండెంట్ ఉద్యోగాలు ఎవరు తీసుకొచ్చింది కెసిఆర్ కాదా అని, పెద్దపల్లి సింగరేణి ప్రాంతా నికి వెళ్లి కెసిఆర్ ఏం చేసింద్రు అని మాట్లాడుతారా అని సింగరేణిలో అడగకుండానే కార్మికులకు కేసిఆర్ న్యాయం చేశారని, కాంగ్రెస్ పాలనలో గురుకుల పాఠశాలలో పిల్లలు పురుగుల అన్నం తింటున్నామని ఏడుస్తున్నారని, కెసిఆర్ పాలనలో రెసిడెన్షియల్ స్కూల్ ఎలా ఉండేవి ఇప్పుడు ఏలా ఉన్నాయని, ఈ రోజు వరకు గురుకుల పాఠశాలలో 37 మంది విద్యార్థులు మృతి చెందారని, ఇంకా సిగ్గులేకుండా కెసిఆర్ పై విమర్శలు చేస్తారా అని ఆరు ఏడు ఏండ్లలో డెంగ్యూ జ్వరాలు ఎందుకు రాలేదని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ఇవన్నీ ఎందుకు వస్తున్నాయని, చికెన్ గున్య, డెంగ్యూ జరాలు ఎందుకు వస్తున్నాయి మీ పనికిరాని తనం వల్ల, మీ చాతగాని తనంవల్లనేనని, వైద్యం మొత్తం పడకే సింది, పెన్షన్, తులం బంగారం, రైతు బరోసా ఏది. ఆ పైసలే కదా రుణమాఫీ కి ఇచ్చిందన్నారు. ప్రపంచంలో ఎన్ని అబద్దా లడినా ముఖ్యమంత్రిని ఎక్కడ చూడలేదన్నారు. ఉద్యోగ రంగంలో కేటిఆర్ పాత్ర కీలకమని 4 లక్షల కోట్ల , పెట్టుబ డులు ఈ రాష్ట్రానికి వచ్చాయని,మేము ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారా 32 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇచ్చి ఫోటోలు దిగారు కానీ ఇప్పటి వరకు ఒక్క నోటిఫికేషన్ ఈ ప్రభుత్వం ఇవ్వలేదని, సంవత్స రానికి 2 లక్షల ఉద్యోగాలు ఏవి అని ప్రశ్నించారు.కాంగ్రెస్ నాయకులను గ్రామాలలో కొద్ది రోజులలో ప్రజలు తరిమి కొడతారని హెచ్చరించారు.

# గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాటు

- అధ్యక్షులుగా కె.వి.రంగా కిరణ్
- ప్రధాన కార్యదర్శిగా దారా రమేష్



భద్రాద్రి కొత్తగూడెం, ( మన వెలుగు ) సెప్టెంబర్ 01 : వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ఆదివారం గణేష్ ఉత్సవ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక కమిటీని వేశారు. కొత్తగూడెం గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షు డిగా కె.వి.రంగా కిరణ్, గౌరవ అధ్యక్షుడిగా కంచర్ల చంద్ర శేఖర్, వందనపు శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా దారా రమేష్. ఉపాధ్యక్షులుగా ఎర్ర కామేష్, లక్ష్మణ్, కూర శ్రీధర్, గొడుగు శ్రీధర్, కాసుల వెంకట్ ను నియమించారు. ఈ సందర్భంగా కె.వి రంగా కిరణ్ మాట్లాడుతూ సెప్టెంబర్ 7వ తేదీన వినా యక చవితి సెప్టెంబర్ 17న నిమజ్జనం, గణేష్ మండపాలు నిర్వహించే కమిటీ సభ్యులు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఉచిత కరెంటు సౌకర్యం గవర్నమెంట్ ద్వారా లభిస్తుం దని పేర్కొన్నారు. గణేష్ మండపాలు నిర్వాహకులు వాళ్ళ పేర్లతో ఒక బ్యానర్ మండపంలో పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెరుగు చింతేశ్వరరావు, యాకయ్య, విజయ లక్ష్మి, సుజాత, సీత, గడిదేసి వెంకటేశ్వర్లు, భాస్కర్ రెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# 2 లక్షల 50 వేల ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే



జగిత్యాల, ( మన వెలుగు ) సెప్టెంబర్ 01 : జగిత్యాల రూర ల్ మండలంలోని హైదర్ పల్లి గ్రామానికి చెందిన దారుకోట మల్లమ్మ మెదడు సంబంధిత సమస్యతో బాధపడుతూ చికిత్స చేసుకొనే ఆర్థిక స్తోమత లేక పోవడంతో స్థానిక నాయకులు మాజీ ఉపసర్పంచ్ గంగాధర్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని ఆదివారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మల్లమ్మ కుటుంబ సభ్యులకు హైదరాబాదులో అందజేశారు. వెంటనే స్పందించి చికిత్సకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే, ముఖ్యమంత్రికి ధారు కోట మల్లమ్మ కుటుంబ సభ్యులు,గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

# స్థానిక ఎన్నికలను తలపిస్తున్న పద్మశాలి సంఘం ఎన్నికలు




జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 01 : పద్మశాలిలు అత్యధికంగా ఉండే కోరుట్ల పట్టణంలో ఆదివారం పద్మశాలి ఎన్ని కలు స్థానిక ఎన్నికలను తలపిస్తు న్నవి. సంఘంలో అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధానకార్యద ర్శి,కోశాధికారి, సహాయ కార్యదర్శి, యువత అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులకు గాను సంఘ ఎన్నికల అధికారులు ప్రకటన ఇవ్వడం జరిగింది.ఇందుకు గాను పోటీల్లో ఉన్న అభ్యర్థులు సంఘ సభ్యుల ఇండ్ల లోకి దుకాణలలో కి వెళ్లి ఓటునీ అభ్యరించారు. సమూహాలను ఏర్పాటు చెయ్యడం సంఘం యొక్క అభివృద్ధి, ఆదాయం సమకూర్చేలా కార్యక్రమాల చేస్తామని హామీలు ఇస్తూ ఓటు వేయాలని అభ్యర్థించారు.పోలింగ్ బూత్ లలో ఎన్నికల సంఘ అధికారులు మరియు పోప సభ్యులచే పకట్బంది ఏర్పాట్లు చేశారు.ఎలాంటి అవాంచనీయ సంఘ టనలు జరగకుండా పోలీస్ సిబ్బంది బందోబస్తు ఏర్పట్లు చేశారు.పోలింగ్ బూత్ అవరణలో ఓటు నీ అభ్యర్థించె అభ్యర్థులు వారి మద్దతు దారులు ప్రచారంలొ భాగంగా ప్లెక్సీలు,గుర్తలను తెలుపుతూ పెద్ద ఎత్తున ప్రచారాలు చేస్తున్నారు.

# భారీ వర్షాలకు ఇల్లు కూలి తల్లి కూతుర్లు మృతి



నారాయణపేట ( మన వెలుగు ) సెప్టెంబర్ 01 : నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలం తీవ్ర విషాదం నెల కొంది. రెండు రోజులుగా ఎడతెరిపి లేకుం డా జోరుగా కురుస్తున్న వర్షాలకు ఇల్లు కూలి తల్లి కూతుళ్లు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. .నారాయణపేట జిల్లా , కొత్త పల్లి మండలం ఎక్కమేడు గ్రామంలో ఆదివారం తెల్లవారు జామున వర్షాల ధాటికి ఇల్లు కూలిన ఘటనలో తల్లి కూతుళ్లు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హనుమమ్మ (78) కు ముగ్గురు కూతుళ్లు, ఓ కుమారుడు ఉండగా, భర్త చనిపోయిన రెండో కూతు రు అంజూలమ్మ (38)తో కలిసి నివాసం ఉండేది. కుమారుడు, కోడలు మరో ఇంట్లో ఉంటున్నారు.

గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఆదివారం తెల్లవారుజామున ఇల్లు కూలడంతో నిద్రలోనే తల్లి కూతుళ్లు ఇద్దరు మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే తహసిల్దార్ అనిల్ కుమార్ సంఘటన స్థలానికి చేరు కుని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. తాహసిల్దార్ మాట్లాడుతూ వాతావరణ శాఖ హెచ్చరికలు, భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరూ బయటికి వెళ్ళరాదని చెరువులు వాగులు సందర్శించరాదని ప్రజలకు సూచించారు.


# రాబోయే రెండు రోజులు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం

## జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి- జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు




గద్వాల్ ప్రతినిధి, ( మన వెలుగు ) సెప్టెంబర్ 01 : ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ఏ ఆపద వచ్చిన లోకల్ పోలీస్ అధికారులకు లేదా డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 87126 70306 కు సమాచారం అందించా లని ఆదివారం జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు తెలిపారు.గద్వాల్ జిల్లాలో రాబోయే రెండు రోజులు అతి బారి వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పట్లతో పోలీస్ అధికారులను, సిబ్బందిని సిద్ధం చెయ్యడం జరిగిందని, ప్రజ లు కూడా గ్రామాలలో, పట్టణాలలో పాత ఇండ్లు, గుడిశ లలో, శిథిలావస్థలో ఉన్న నివాసలలో ఉండే వారు అప్రమ త్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ప్రజలకు సూచించారు. వర్షాల వల్ల ప్రజలకు రహదారుల పై గాని , ఇతర ప్రదేశాలలో ఏ సమస్యా తలెత్తిన వెంటనే స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, విద్యుత్, ఆర్ అండ్ బి, వైద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ వర్షాల వల్ల కలిగే ప్రమాదాల పై స్పందించే విధంగా పోలీస్ అధికారు లను సిద్ధం చెయ్యడం జరిగిందని అన్నారు. అలాగే కృష్ణ , తుంగభద్ర నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గొర్రెలు, పశువులు కాపరులు అటువైపు గానీ , వాగులు, వంకలు వైపు వెళ్లవద్దని, గ్రామాలలో కూడా ఎప్పటికప్పుడు పరిస్థితులను తెలుసుకునేందుకు గస్తీ పోలీసులను అప్రమత్తం చెయ్యాలని అధికారులను ఆదేశించినట్లు ఎస్పీ తెలిపారు .వర్షాలలో విద్యుత్ స్థంబాలకు ఎర్థింగ్ ద్వారా విద్యుత్ సరఫరా అయ్యి కరెంట్ షాక్ తగిలే అవకాశం ఉందని జిల్లా ప్రజలు పిల్లలు ఎవరు కూడా విద్యుత్ స్థంబాలను కానీ విద్యుత్ పరికరాలను ముట్టుకోకుండా వారిని జాగృతం చేయాలని ,అలాగే విధ్యుత్ సరఫరా లో ఏదైనా లోపం ఉంటే వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. బారి వర్షాల వల్ల ఏదైనా విపత్కర సమస్య వస్తే లోకల్ పోలీస్ అధికారులకు లేదా డయల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 87126 70306 నెంబర్లకు సమా చారం అందించడంతో తక్షణ సహాయక రక్షణ చర్యలు పోలీస్ అధికారులు చేపడతారని అన్నారు .ప్రజలందరూ కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు పాటించాలని, వర్షానికి తడిసిన విద్యుత్ స్థంబాలను, గోడలను తాకరాదు, వాటికి కరెంట్ షాక్ వచ్చి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంటుంది.ఇనుప వైర్ లపై గృహిణి లు బట్టలు ఆరవేయరాదు కరెంట్ షాక్ తగిలే ప్రమాదం ఉంటుంది. ఇంటి పై కప్పుగా వేసిన ఇనుప రేకులను తాకరాదు.శిథిలావస్థలో ఉన్న ఇండ్లు ,మట్టీ గోడలు తో ఉన్న ఇళ్ళలో, ఉధృతంగా ప్రవహించే నాలల దగ్గర ఉండే నివాసలలో ఉండకండి,అవి ఊహించని విధంగా కూలిపో యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంటుంది. రైతులు మీ వ్యవసాయ బావుల వద్ద ,బోర్ ల వద్ద కరెంట్ పెట్టె ముందు తడిసిన స్టార్టర్ బాక్స్ లను,ఫ్యూజ్ బాక్స్ లను చేతులతో ముట్టుకోరాదు.వరద నీటికి చెరువులు,కుంటలు నిండి చెరువు కట్టలు తెగి పోయే ప్రమాదం ఉంటుంది. కావున ప్రజలు అప్రమత్తం గా ఉండగల రు.చిన్న పిల్లలు మరియు ఈత రానివారు ఎట్టిపరిస్థితుల్లో కూడా చెరువు లోకి ఈత కు గాని లేదా చేపల వేటకు గాని వెళ్ళరాదు. తల్లిదండ్రులు పిల్లలను బయటికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవల సి ఉంటుంది.వాహనదారులు ప్రయాణిం చేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించండి. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి , గుంతలు ఏర్పడి , అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహన దారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది.కావున జాగ్రత్తగా, నెమ్మదిగా చూసు కొని ప్రయాణించండి.వరదల వలన డ్రైనేజి కాలువల మ్యాన్ హోల్స్ వాటికవే తెరువబడి ఉంటాయి కావున జాగ్రత్త గా ప్రయాణించగలరు.వర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జి ల వద్ద నీరు ప్రవహిస్తున్నపుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయకండిని సూచించారు.

# సింగరేణిలో నిఘా మధ్య ఎగ్జామ్



భద్రాద్రి కొత్తగూడెం, ( మన వెలుగు ) సెప్టెంబర్ 01 సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న అసిస్టంట్ ఫోర్మన్ ట్రైనీ (మెకానికల్) టి అండ్ ఎస్ గ్రేడ్- సి పోస్టులను అంతర్గ త అభ్యర్థులతో భర్తీ చేసే కార్యక్రమంలో భాగంగా ఆదివారం సింగరేణి మహిళా డిగ్రీ పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహిం చడం జరిగింది. జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి పి.సామ్యూల్ సుధాకర్ జిఎం(ఈ అండ్ ఎం) విజిలెన్స్ కే.ప్రసాదరావు ఈ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్షా విధా నాన్ని పరిశీలించారు. 10 ఖాళీలకు అర్హులైన 126 అభ్యర్థు లకు హాల్ టికెట్లు జారీ చేయగా 113 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించడం జరిగింది. ఈ పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుం దని దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు సింగరేణి వెబ్ సైట్ సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వా రం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుంద ని జిఎం(పర్సనల్) వెల్ఫేర్ పి.సామ్యూల్ సుధాకర్ తెలిపారు.